ప్రజాశక్తి

ఆదివారం 13 ఏప్రిల్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పెరిగిన వడగాల్పులు

గుంటూరు,పల్నాడు జిల్లాల్లో భారీ ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వేసవి తీవ్రత పెరగడంతో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వడగాల్పులు ప్రారంభం అయ్యాయి. శనివారం పల్నాడులోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. రెంటచింతల, జంగమేశ్వరపురం తదితర ప్రాంతాల్లో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. వేసవి తీవ్రత పెరగడంతో వృద్దులు, పిల్లలు అల్లాడుతున్నారు. గత వారం వరకు వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నా ఉదయం, సాయంత్రం చల్లటి గాలులు వీయడం వల్ల ఎండ తీవ్రత అంతగా తెలియలేదు. అయితే ఇటీవల బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన తరువాత వేడిగాలులు మరింత పెరిగాయి. అల్పపీడనం వల్ల కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురిసినా ఆ తరువాత మళ్లీ ఎండ తీవ్రత పెరుగుతోంది. ఆదివారం నుంచి పల్నాడు, గుంటూరుజిల్లాలోని వివిధ మండలాల్లో వేడిగాలులు పెరుగతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 44 డిగ్రీల వరకు నమోదు అవుతాయని తెలిపింది. వేసవి తీవ్రత పెరిగి వడగాల్పులు కూడా ప్రారంభం కావడంతో ప్రజలు పగటి సమయంలో బయటకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. విద్యా సంస్థల నుంచి విద్యార్థులు మధ్నాహ్నం 12.30 గంటలకు ఇళ్లకు వెళ్లడానికి ఎండ బారిన పడుతున్నారు. వేడిగాలులు పెరుగుతున్నందు వల్ల షుగర్,బిపి,గుండెనొప్పి వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగవద్దని వాతావరణ శాఖ సూచించింది. వేసవి తీవ్రతతో మధ్యాహ్న సమయంలో బయటకు రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అలాగే శీతపానియాలు, ఐస్‌క్రీమ్ పార్లర్‌లకు గిరాకీ పెరుగుతోంది. అలాగే పగటి సమయంలో ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల రాత్రి వేళ 10 గంటల వరకు వడగాల్పుల ప్రభావం కన్పిస్తోంది. ఎసిలు, కూలర్ల వినియోగం పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. తుపాను ముందు ప్రశాంతత మాదిరిగా అకాల వర్షాలు, చల్లటి గాలులతో కొంత మేరకు ఉపశమనం పొందిన ప్రజలు గత వారం నుంచి ఉష్ణోగ్రతల పెరుగుదలతో వేసవి సెగలకు తాళలేక పోతున్నారు. రాజధాని అమరావతి, తాడేపల్లి ప్రాంతంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిందని అధికార వర్గాలు తెలిపాయి. ఆదివారం గుంటూరు జిల్లాలో 8 మండలాలు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో 10 చొప్పున వడగాల్పులు వీస్తాయని గరిష్టంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వేసవి తీవ్రత పెరగడంతో జిల్లాలోనిగ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయి. అప్రకటిత విద్యుత్ కోత ప్రారంభం అయింది. విద్యుత్ సమస్యలు పెరిగాయని, కానీ కోతలు లేవని అధికారులు చెబుతున్నారు. అంతరాయాలు పెరగడం, మరమ్మత్తుల సమస్యతోనే కొన్ని సందర్భాలలో సరఫరాలో ఇబ్బంది ఏర్పడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

ఇంటర్‌లో ద్వితీయ స్థానం

- గుంటూరు జిల్లాలో 91 శాతం ఉత్తీర్ణత
- పల్నాడులో సత్తా చాటిన ప్రభుత్వ విద్యా సంస్థలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్మీడియట్ ఫలితాల్లో గుంటూరు జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్‌లో 91 శాతం, జూనియర్ ఇంటర్‌లో 82 శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. గతేడాది మాదిరిగానే రెండో స్థానాన్ని నిలబెట్టుకోవటం తోపాటు ఉత్తీర్ణత శాతం గతం కంటే పెరిగింది. గత సంవత్సరం జిల్లాలో ప్రధమ సంవత్సరం లో 81 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది ఒకశాతం పెరిగింది. ద్వితీయ సంవత్సంలో 87 శాతం నుండి 91 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది. జూనియర్ ఇంటర్ (జనరల్) విద్యార్థులు 32,613 మందికి గాను 26,872 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ (జనరల్) విద్యార్థులు 28,231 మంది పరీక్ష రాయగా 25,646 మంది ఉత్తీర్ణుల య్యారు. అలాగే ఒకేషనల్ విద్యను అభ్యసించిన ప్రధమ సంవత్సరం విద్యార్థులు 1075 మందికి గాను 609 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 764 మందికిగాను 545 మంది ఉత్తీర్ణుల య్యారు. ఫలితాల్లో వివిధ ప్రభుత్వ యాజమాన్యాల్లోని కళాశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజిలు ప్రధమ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే ఎపి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజిలు ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రధమ సంతవ్సరంలో 52 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ద్వితీయ సంవత్సరంలో ఎయిడెడ్ కాలేజిల్లో 71శాతం, కోఆపరేటివ్ జూనియర్ కాలేజి 98 శాతం, ప్రభుత్వ జూనియర్ కాలేజిలు 76 శాతం, హైస్కూల్ ప్లస్‌లు 71 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇక ప్రైవేటు విద్యా సంస్థలు 92 శాతం ఉత్తీర్ణత సాధించాయి. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం.నీలావతి దేవి తెలిపారు. జిల్లా మొత్తంగా 12,622 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 10,301 మంది ఉత్తీర్ణులు అయ్యారని, 82 శాతంతో రాష్ట్రంలో 12వ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే ప్రధమ సంవత్సరంలో 16,121 మందికిగాను 10,495 మంది ఉత్తీర్ణత సాధించి, 65శాత ఉత్తీర్ణత నమోదు చేశారు.

రాజకీయ వివాదాల్లో పోలీసులు

7 వీక్షణం

8 లో

మాకినేని బసవపున్నయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బసవపున్నయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఘన నివాళి

▶ 2లో

పేదల కోసమే కెవిఎస్ హైస్కూల్‌ను స్థాపించాం

ఘనంగా శత వసంతాల ఉత్సవాలు

▶ 3లో

రేపు సిఎం పొన్నెకల్లు రాక

ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ తేజ

మార్గదర్శి, బంగారు కుటుంబంపై సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాడికొండ మండలం పొన్నెకల్లులో సోమవారం జరిగే డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో సిఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎ.భార్గవ తేజ పరిశీలించారు. పొన్నెకల్లు ఎస్సీ కాలనీలో వున్న డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళి అర్పిస్తారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను భార్గవ్ తేజ పరిశీలించారు. శానిటేషన్, వాహనాల పార్కింగ్, బ్యారీకేడ్ పనులను సజావుగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అతిధులకు, స్థానిక ప్రజలకు స్నాక్స్, మంచి నీరు వంటివి అందించేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభం నుండి పూర్తి అయ్యేవరకు నిరంతర విద్యుచ్ఛక్తి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పొన్నెకల్లు గ్రామంలో రాష్ట్ర స్థాయి డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాలలో భాగంగా పి4 మార్గదర్శి-బంగారు కుటుంబం విధానం అమలుకు సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. డియం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి , ఎస్.ఈ ఆర్ డబ్ల్యు ఎస్ బ్రహ్మయ్య ,ఆర్‌డివో కె.శ్రీనివాస రావు, డీపీఓ నాగసాయి, డి.ఈ ఆర్ అండ్ బి చిన్నయ్య , తాడికొండ ఎంపిడివో సమతా వాణి , తహశీల్దార్ మెహర్ కుమార్, ఆర్ ఐ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

గుంటూరులో సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీలో సిపిఐ నేత నారాయణ తదితరులు

వక్ఫ్ చట్ట సవరణ ఉపసంహరించాల్సిందే

గుంటూరు నిరసన ప్రదర్శనలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజ్యాంగ ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ధ్వజమెత్తారు. వక్స్ బోర్డు సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ గుంటూరులో శనివారం భారీ నిరసన ప్రదర్శన చేశారు. మల్లయ్యలింగంభవన్ నుంచి పాతబస్టాండ్ మీదుగా మాయాబజార్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం అక్కడ బిల్లు కాపీలు దగ్ధం చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలో పెద్దఎత్తున నినాదాలు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులతో పాటు ఎంతో మంది ముస్లింలు అశువులు బాసారని గుర్తుచేశారు. వక్స్ బోర్డు బిల్లు ముస్లింల సమస్య కాదని, అన్ని వర్గాల ఆస్తులను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చర్య అని మండిపడ్డారు. కార్పొరేట్లకు అటవీ భూములు, వక్స్

2 లో

మత సామరస్యాన్ని కాంక్షిస్తూ విజయవాడ పిబి సిద్దార్థ ఆడిటోరియంలో

నేడు సమైక్యతా శంఖారావం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మత సామరస్యాన్ని కాంక్షిస్తూ విజయవాడ మొగల్రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు 'సమైక్యతా శంఖారావం' జాతీయ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, ఎఐసిసి మైనారిటీ విభాగం చైర్మన్, రాజ్యసభ సభ్యులు అయిన ఇమ్రాన్ ప్రతాప్ ఘుడి, విశిష్ట అతిథిగా ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ పాల్గొంటారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ వర్ధన్, పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్, యుపి మాజీ మంత్రి మొయిద్ అహ్మద్ హాజరు కాను న్నారు. ఆత్మీయ అతిథులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తెలసిరెడ్డి, సొసైటీ ఆఫ్ కమ్యూనల్ హార్మొనీ వైస్ ప్రెసిడెంట్ కె.విజయరావు, మాజీ ఎంపి, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. చాపకింద నీరులా దేశంలో పాకుతున్న మత ఛాందస భూతాన్ని నిలువరించేందుకు జరుగుతున్న మత సామరస్య శంఖారావంలో లౌకికవాదులు, మత సామ రస్యాన్ని కాంక్షించే శాంతికాముకులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య ప్రేమికులు తదితర అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

వక్ఫ్ చట్ట సవరణ ఉపసంహరించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

భూములు దొచిపెట్టేందుకే నక్లెట్లపై దాడులు, వర్ఫ్ బోర్డు చట్ట సవరణలు చేస్తున్నారని విమర్శించారు. వక్స్ బోర్డు చట్ట సవరణను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు షేక్ మస్తాన్‌వలి, సిపిఐ నాయకులు జంగాల అజయ్‌కుమార్, కోటా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పట్టణ పరిధిలోని పొన్నూరు రోడ్డులోని హుస్సేన్ నగర్ ప్రాంతంలో శనివారం రాత్రి అవగాహన ర్యాలీ జరిగింది. గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వీటి అమ్మకం, వినియోగం నిర్మూలించడానికి తీసుకోవలసిన నివారణ చర్యల గురించి చర్చించారు. ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. గుంటూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మారయ బాబు, గుంటూరు–1 ఎక్సైజ్ స్టేషన్ సిఐ లత, ఎస్ఐ ఎం.డి.కె.షరీఫ్ పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్లలో నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలి : కమిషనర్

ప్రజాశక్తి – గుంటూరు

అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు అక్షయ పాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. శనివారం నగరంలోని బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి అన్న క్యాంటీన్లలో ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు అన్నా కాంటీన్ కు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు.

రేపు స్పందన రద్దు

ప్రజాశక్తి–పల్నాడు జిల్లా

రేపు (అనగా సోమవారం) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో కలెక్టరేట్ అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్.పి కె.శ్రీనివాసరావులు శనివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అధికారిక సెలవు దినం కావడంతో జిల్లా, డివిజన్, మండల స్థాయి లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను సైతం రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి సహకరించాలని కోరారు.

స్మార్ట్ టెక్స్ , జిఎంసి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి – గుంటూరు

స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నిర్వహణకు త్వరలో తేదీలను ఖరారు చేస్తామని, గుంటూరు నగరం మరియు గుంటూరు జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు మరొకసారి శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని సచివాలయాల్లో క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టేషన్ చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో నగరంలో 10వ తరగతి పైన చదివిన నిరుద్యోగ యువతకు వారి అర్హతకు తగిన విధంగా ఉండేలా షుమారు 50 కంపెనీల నుండి ఉద్యోగాలు అందించేలా గుంటూరులో యన్.టి.ఆర్ క్రీడాప్రాంగణం నందు ఈ నెలలో మెగా జాబ్ మేళాకు ఏర్పాట్లు చేస్తామన్నారు.నగరంలో ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత తమకు అందుబాటులోని వార్డ్ సచివాలయంలో క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్టేషన్ చేసుకోవాలని కోరారు.

బసవపున్నయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాశక్తి–గుంటూరు

మాకినేని బసవపున్నయ్య 33వ వర్ధంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అధ్యక్షతన జరిగిన సభలో బసవపున్నయ్య చిత్రపటానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు పూలమాల వేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తూర్పుపాలెంలో జన్మించి, గుంటూరులో ఎ.సి కళాశాలలో చదువుతూ స్వతంత్రోద్యమంలో పాల్గొన్నారని, అదే స్ఫూర్తితో పేదప్రజల, పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. కమ్యునిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద, మితవాద ధోరణులకు వ్యతిరేకంగా నిలబడి సిపియంను ముందుకు తీసుకువెళ్ళారు. ఆయన స్ఫూర్తితోనే జిల్లాలో వెంకటపతి, మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ, శివారెడ్డి లాంటి నాయకులు ఉద్యమంలో కీలకంగా పనిచేశారన్నారు. నేతాజి మాట్లాడుతూ బసవపున్నయ్య చిన్నతనం నుండి ప్రజాసమస్యలపై పనిచేస్తూ కమ్యూనిస్టు ఉద్యమంవైపు ఆకర్షితులయ్యారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. 1950లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికై పార్టీ కార్యక్రమం రూపొందించడంలో కీలపాత్ర పోషించారన్నారు. రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని, సిపియం అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీకి 14 ఏళ్లపాటు సంపాదకులుగా పనిచేశారన్నారు. మాకినేని స్ఫూర్తితో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపియం నగర కార్యదర్శి కె.నళీనీకాంత్, సి.వెంకటరావు, సి.హెచ్.కుమార్, జి.మోహన్‌రావ్, వై.కృష్ణకాంత్, కిరణ్, ఖాశింషహీద్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'విజ్ఞాన్' ప్రభంజనం

ప్రజాశక్తి–గుంటూరు

టాపర్లను అభినందిస్తున్న శ్రీకూర్మనాథ్ తదితరులు

ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థులు వీ.కౌశిక్ 992, ఎం.అఖిలేష్ 989, జీ.నాగేంద్ర గుప్త 989, ఎన్.నాగ మోక్షజ్ఞ 989, బీ.షాన్ బాష 988, ఎస్.మోహన్ నాగ కార్తీక్ 988, సీహెచ్ చరణ్ కుమార్ 987, వై.పార్థసారథి 987, కే.భానుప్రకాష్ రెడ్డి 987, కే.యశస్వి 987, ఎం.కవిత 987, పీ.కంచన్ కుమారి 987, టీ.జాహ్నవి 987, కే.విష్ణువర్ధన్ 986, ఎస్. అన్వేష్ 986, సీహెచ్ ఎల్ఎల్ పావని 986, కే.లక్ష్మీ భవాని 986, కే.వెంకటరెడ్డి985, ఎం.తారక్‌రామ్ 985, జీవీ. అమూల్య తేజస్వి 985, సీహెచ్.అక్షతి 985 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో ఎస్‌డీ మహమ్మద్ అష్రఫ్ 465, టీడీఎస్ఎన్‌పీ లక్ష్మణ్ నారాయణ 465, పీ.పూజిత 465 జీ.యశ్వంత్, కే.తేజ ప్రకాష్, పీ.సమీర్, ఎం.సత్య, డీ.తరుణ్‌రాజు, ఎన్.వంశీక్రిష్ణారెడ్డి, డీ.రామ్‌చరణ్, ఎం.హరీష్, ఐ.భాను త్రివేద్, ఎస్‌కే ఫయాజ్‌అహ్మద్, పీ.సుషాంత్, ఎంవీ.అమతవర్షిణి, ఓ.సుప్రియ, పీ.వర్షిణి, ఆర్.మహేశ్వరి, వీ.నిక్షిత, కాటూరి అక్షయ, ఆర్.లక్ష్మి చరిత 464 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ అధినేత డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన వారితో డిజిఎం తదితరులు

ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి–గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని నారాయణ కాలేజి విద్యార్థులను స్థానిక జోనల్ కార్యాలయంలో నారాయణ విద్యాసంస్థల డిజిఎం శ్రీనివాసులురెడ్డి, కోర్ డీన్ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ తార్నాక చంద్రశేఖర్ అభినందించారు. జూనియర్ ఎంపిసి విభాగంలో షేక్.కరిష్మా, ఎండి.ఖయ్యూమ్, కెవి కార్తీక్ 466 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. జూనియర్ బైపిసి విభాగంలో సిహెచ్.మహాలక్ష్మి, ఎస్.తహసీన్, పి.సైమా 435 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. అలాగే సీనియర్ ఎంపిసి, బైపిసి విభాగాల్లో 990 ఒకరికి, 989 నలుగురు సాధించారన్నారు. ఈ సందర్భంగా టాపర్లను అభినందించిన వారిలో డీన్‌లు వల్లభరావు, కోటేశ్వరరావు, మురళి, సుభానీ, ఎజిఎంలు హనుమంతరావు, రాజు, రామకృష్ణ, రామారావు, అపర్ణ, ప్రిన్సిపాల్ ఉన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళి

ప్రజాశక్తి–గుంటూరు

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 63వ వర్ధంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొని పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ జి.బ్రహ్మయ్య, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సంగీతరావు, ఈఈ అశోక్, ఇతర అధికారులు అన్సారి, ప్రసాద్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు

డ్రెయిన్లలో పూడికతీత పనులు వేగంగా చేయాలి

ప్రజాశక్తి – గుంటూరు

గుంటూరు నగర పరిధిలో ప్రధాన ఔట్ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు వేగవంతం చేసి, వెంటనే పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం కమిషనర్ విద్యానగర్, నగరాలు, గోరంట్ల, రెడ్డి పాలెం తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పనులను మరియు ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు మరియు భవన నిర్మాణ అనుమతులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు నగరంలో ప్రధాన డ్రైన్లతో పాటు అంతర్గత రోడ్లలోని డ్రైన్లలోని పూడికతీత పనులు పక్కాగా నిర్వహించాలని,వీటితోపాటు తొలగింపు పనులను ప్రత్యేక డ్రైవ్ మోడ్ లోచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలం రాకముందే నగరంలోని ప్రధాన రహదారులు మరియు అంతర్గత రోడ్లలోని డ్రైన్లలో పూర్తి స్థాయిలో పూడికతీత పనులు పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని, డ్రైన్ల పై ఉన్న ర్యాంపులను తొలగించి నూరు శాతం పూడికతీత జరగాలన్నారు. పనులు చేపట్టకముందు, జరిగిన పిదప ఫోటోలు మరియు స్థానికుల సంతకాల వివరాలు అంచనాలతో పొందుపరచాలన్నారు. స్థానికులకు అసౌకర్యం కలుగకుండా తొలగించిన పూడికను వెంటనే తరలించాలన్నారు. డ్రైన్ ఎండ్ వరకు పూడిక తీసేలాగా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక్షంగా పరిశీలించి సిఫారసు చేసిన వాటికే బిల్లుల చెల్లింపులు ఉంటాయన్నారు. సిల్ట్ తొలగింపు పనులను ఇంజనీరింగ్ మరియు ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో చేయాలన్నారు. నగరంలో చెత్తకుప్పలు తొలగింపులో జాపయం జరుగుట పై ప్రజల నుండి అనేక పిర్యాదులు వస్తున్నాయని, గత వారం నుండి నైట్ శానిటేషన్ ద్వారా ప్రధాన రోడ్ల స్వీపింగ్ పనులు ప్రారంభించామని, వార్డులలో ఉన్న చేత్తకుప్పలు కనపడకుండా ఎప్పటికప్పుడు తరలించాలన్నరు. అనంతరం విద్యానగర్ లో భవన నిర్మాణ ఓ.సి లనుపరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు జరగాలని, అనుమతి పొందిన ప్లాన్ డీవియేషణ్ అయితే ఓ.సి లకు అనుమతి ఇవ్వడం జరగదన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అనధికార నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వర రావు, ఏ.సి.పి రెహమాన్, యస్.యస్ లు సోమశేఖర్, ఐజాక్, టి.ఫై.యస్ లు, ఏఈలు,శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

గొప్ప త్యాగపురుషుడు ఏకలవ్యుడు

ప్రజాశక్తి–గుంటూరు

విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యేలు

భారతదేశ ఇతిహాస చరిత్రలో గిరిజన సంస్కృతిలో ఆవిర్భవించిన గొప్ప త్యాగ పురుషుడు పోరాటయోధుడు అయిన ఏకలవ్యుడు ఎరుకల సామాజికవర్గానికి స్ఫూర్తిదాయకమని ప్రత్తిపాడు శాసనసభ్యులు బి.రామాంజనేయులు పేర్కొన్నారు.జై ఏకలవ్య అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరావతి రోడ్డు, నగరాలులో ఏకలవ్యుని విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. రామాంజనేయులు మాట్లా డుతూ ఏకలవ్యుడు తాను నమ్మిన ద్రోణాచార్యుని మట్టి బొమ్మనే గురువుగా ఎంచుకొని ధర్మానికి కట్టుబడి వీరాధివీరులకు ఎదురెడ్డి నిలిచి యోధానుయోధులను మట్టి కరిపించి త్యాగ పురుషుడిగా కీర్తి గడించాడన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎరుకల సమాజ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేస్తున్నదన్నారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ రాజకీయంగా గిరిజనుల ఎదుగుదలకు సంఘటితంగా వర్గాలకతీతంగా కలిసికట్టుగా నడవాలని కోరారు. ఎమ్మెల్సీ కుంభా రవిబాబు మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్లు ఆరు శాతం రాష్ట్రవ్యాప్తంగా కచ్చితంగా అన్ని స్థాయిలలో అమలు చేసేలా కషి జరగాలన్నారు. సభకు సంఘం అధ్యక్షులు మేడా లక్ష్మయ్య అధ్యక్షత వహించగా, విజయవాడ ఏఎస్పి కుంభా కోటేశ్వరరావు, సంఘం ఉపాధ్యక్షులు ఉయ్యాల వెంక టేశ్వర్లు, కార్యదర్శి తోకల పాపారావు, మేడా బ్రహ్మయ్య, టి.రామకృష్ణ, కె.ఏడుకొండలు, స్థానిక కార్పొరేటర్ నూకవరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే కెవిఎస్ హైస్కూల్‌ను స్థాపించాం

అధ్యక్ష ఉపన్యాసం ఇస్తున్న హై స్కూల్ శాశ్వత ట్రస్ట్, విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దుర్యోధనుడి ఏకపాత్రాభినయం

- మీ అందరి సహకారం అవసరం
- పాఠశాల శతవసంత ఉత్సవాల్లో శాశ్వత ట్రస్టీ కాట్రగడ్డ నారాయణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

పాఠశాల లాభాల కోసం స్థాపించిన సంస్థ కాదు కేవలం పేద ప్రజల పిల్లల కోసం ఏర్పాటు చేసిన సంస్థ ఈ సంస్థ సక్రమంగా కొనసాగాలంటే మీ అందరి సహకారం అవసరమని కెవిఎస్ హైస్కూల్ శాశ్వత ట్రస్టీ కాట్రగడ్డ నారాయణ అన్నారు. మండలంలోని చిలువూరు గ్రామంలోని ఈ పాఠశాల శత వసంతాల ఉత్సవాలను ఆయన అధ్యక్ష ఉపన్యాసంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు 94 సంవత్సరాలు ఇకమీదట ఈ పాఠశాల కొనక సాగాలంటే మీ అందరి అండదండలు కావాలన్నారు. రాబోయే కాలంలో మంచి అర్హత గల ఉపాధ్యాయులను నియమించి అనేక ఉన్నతమైన కోర్సులు కంప్యూటర్ కోర్సులు తీసుకొస్తామని హామీని ఇచ్చారు. పాఠశాల కింద 18 ఎకరాల పొలం ఉన్నది నామమాత్రపు ఫీజుతో పాఠశాలను కొనసాగిస్తామన్నారు. అంతకుముందు కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థుల స్వాగత నఅత్య గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే నఅత్య నాటక గీతం హైదరాబాద్ కు చెందిన రవి దుర్యోధన ఏకపాత్రాభినయం మరియు విద్యార్థిని విద్యార్థుల నఅత్య గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి ఇది అతని సంతకం భద్రాచలం ఫౌండేషన్ విశాఖపట్నం వారి దొందు దొందే హాస్య నాటకం ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ గుమ్మ సాంబశివరావు నన్నపనేని నాగేశ్వరావు పిన్నమనేని మురళీకృష్ణ బి.లలితానంద ప్రసాద్ వి ప్రభాకర్ రావు ప్రధానోపాధ్యాయుడు పివి నరసింహారావు స్థానికులు జెట్టి బాలరాజు జి శ్రీనివాసరావు వై బ్రహ్మేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శివకుమార్

వైయస్సార్ కళా పరిషత్ ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

వైయస్సార్ కళా పరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. స్థానిక రామలింగేశ్వరపేట ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నాటిక పోటీలకు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గని, తొలుత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ బఅందాన్ని ఆయన అభినందించారు. రజక సంఘం నాయకులు పెసర్లంక రమణ ను వైయస్సార్ పురస్కారంతో సత్కరించారు. తొలి రోజు నాటిక పోటీలలో భాగంగా హైదరాబాద్ గోవాడ క్రియేషన్స్ వారి అమ్మ చెక్కిన బమ్మ నాటికను ప్రదర్శించారు. జ్యోతి రాజ్ బీశెట్టి రచనకు, వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దేవినేని అవినాష్, ఆరాధ్యుల కన్నా, అక్కిదాసు కిరణ్ కుమార్, కె హరీష్ పాల్గన్నారు. ఈ సందర్భంగా పెసర్లంక వెంకట దుర్గ బఅందం కూచిపూడి నఅత్యాన్ని ప్రదర్శించారు.

కళల పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టిన నేత చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

ప్రజాశక్తి - యడ్లపాడు

"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో కళలకు పునరుత్తాన దిశగా ఓ శుభప్రారంభం జరిగింది. కళలపై ఆయన చూపిస్తున్న నిబద్ధత, ప్రభుత్వ స్థాయిలో తీసుకుంటున్న చర్యలు ఈ రంగానికి కొత్త శ్వాస నూరుతున్నాయి" అని పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ. శనివారం గుంటూరు జిల్లా లింగరావుపాలెంలో జరిగిన కొండవీడు కళాపరిషత్ జాతీయస్థాయి నాటక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఏ ప్రాంతంలో కళలు వికసిస్తాయో, ఆ ప్రాంతం అభివఅద్ధి బాటలో దూసుకుపోతుంది. అదే సత్యం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో నిజమవుతోంది" అన్నారు. "ఇటీవల సీఎం చేతుల మీదుగా 80 మందికిపైగా కళారత్న అవార్డులను అందజేయడం గొప్ప ఘట్టం. 6 కిలోల బరువుతో అందించిన ఆ జ్ఞాపకాలు కళాకారుల జీవితాల్లో మరపురాని మధుర క్షణాలుగా నిలిచిపోతాయి. ఉగాది పురస్కారాలను విజయవంతంగా అందజేశాం. ఈ నెల 16న కందుకూరి పురస్కారాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా అందించేందుకు సన్నద్ధమవుతోంది" అని తెలిపారు. "జిల్లా స్థాయిలో 134 మందికి లక్ష రూపాయల నగదు బహుమతులతో అవార్డులు అందించడం ఒక చారిత్రక ఘట్టం. కళలకు ఇలా గౌరవం ఇవ్వడం ద్వారా ప్రజల మధ్య కళల పట్ల గౌరవభావన పెరుగుతుంది" అని అన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా పాలాభిషేకాలు నిర్వహించాల్సిన అవసరం

ఉందని ఆయన పిలుపునిచ్చారు. "మన ముఖ్యమంత్రి తాపేత్రంలా శ్రమిస్తున్న తీరు, ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధత వర్ణనాతీతం. విజయవాడ బుడమేరు పొంగినప్పుడు ఆయన చేసిన పోరాటం చూసి వ్యక్తిగతంగా నేను 'మనుషులు ఆపదలు ఆప్తుడు', 'ప్రజల సేవకై పుట్టిన పరిపూర్ణ మానవుడు' వంటి గీతాలు రచించాను" అని పేర్కొన్నారు."ఉప ముఖ్యమంత్రి, సాంస్కఅతిక శాఖ మంత్రులు ఇద్దరూ కళారంగం నుంచి వచ్చినవారే కావడంతో, ఈ రంగానికి మరింత ఊపు వస్తుంది. కళలు కేవలం వినోదానికి మాత్రమే కాదు %-% మనుషుల మానసిక ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తాయి. ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు కేటాయిస్తే, ప్రజల వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయని నేను నమ్ముతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఇక నాటక అకాడమీ ద్వారా స్వయంగా ఖర్చులు భరిస్తూ నాటక పోటీలు నిర్వహిస్తున్న కళా సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ మద్దతు లభించేలా ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించి, సాంస్కఅతిక శాఖ మంత్రి దఅష్టికి త్వరలో తీసుకెళ్తామని గుమ్మడి గోపాలకఅష్ణ తెలిపారు.

దర్శకుల సృష్టి 'కోటప్పకొండ' షార్ట్ ఫిలిం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కోటప్పకొండ షార్ట్ ఫిలిం దృశ్యరూపానికి సఅష్టికర్తలు దర్శకులేనని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లోని భువనచంద్ర టౌన్ హాల్లో శనివారం రాత్రి 'కోటప్పకొండ' ఓటీటీ సినిమా సక్సెస్ మీట్ జరిగింది. కోటప్పకొండ స్థలపురాణాన్ని అందమైన దృశ్యరూపంగా చిత్రీకరించిన దర్శకులు నరేష్ దోనే, మణి వరణ్ లను ఎమెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన దర్శకుల అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతు మహా శివరాత్రి రోజున 25 లక్షలకు పైగా ప్రేక్షకులు కోటప్పకొండ చరిత్ర షార్ట్ ఫిలిం వీక్షించడం ద్వారా చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సినీ దర్శకుడు మా - ఏపి' వ్యవస్థాపకులు దిలీప్ రాజా మాట్లాడుతూ తన దగ్గర దర్శకత్వ శాఖలో శిక్షణ పొందుతున్న నరేష్ దోనే, మణి వరణ్‌లు తమ తొలి ప్రయత్నంలో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కో-ఆర్డినేటర్ రజియ, కాస్ట్యూమ్ డిజైనర్ పట్నాల పార్వతి, నటుడు ఈదర అమర్ నాథ్, నిర్మాత రావూరి సురేష్ బాబులను ఎమ్మెల్యే సత్కరించగా మొమెంటోలను మాతృశ్రీ రాజేశ్వరి నృత్య కళాశాల, త్రికోటేశ్వర దేవస్థాన సిబ్బంది అందజేశారు.

"సేవ్ ఎనర్జీ - సేవ్ లైఫ్"

నారాకోడూరులో విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - చేబ్రోలు

"సేవ్ ఎనర్జీ - సేవ్ లైఫ్" అంటూ నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం నారాకోడూరులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శక్తి వనరులను వినియోగించుకోవడం, పొదుపుగా ఉపయోగిం చుకోవడం అనే అంశం గురించి ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ 'సేవ్ ఎనర్జీ - సేవ్ లైఫ్' అని విద్యార్థుల ద్వారా స్లోగన్స్ ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ భవిష్యత్తులో భూమిపై ఉన్న జీవరాసుల ప్రాణాలను కాపాడుకోవడానికి, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి శక్తిని ఆదా చేయండని సూచించారు. సేవ్ ఎనర్జీ సేవ్ లైఫ్, రేపు బాగా జీవించడానికి, ఈ రోజే శక్తిని ఆదా చేయండి అన్నారు. శక్తి వనలను పొదుపుగా వాడుకోని, గ్లోబల్ వార్మింగ్ స్థాయిని తగ్గించండని తెలిపారు. విద్యార్థులకు శక్తివనరుల సామర్థ్యము వాటి పరిరక్షణ ఆవశ్యకతను గురించి అవగాహన కల్పించడం జరిగింది. ర్యాలీ అనంతరం విద్యార్థులకు శక్తి వనరులు పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖనము వ్యాసరచన నినాదాలు రాయడం పై పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ శ్రీనివాసరావు ఎం వెంకటేశ్వరరావు డి వి శ్రీనివాస్ కే ప్రసాద్ , ఎన్ ఉమామహేశ్వరి కఅష్ణారావు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి..

18 మంది అరెస్టు, రూ 23 వేలు నగదు స్వాధీనం...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోడి పందెల స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్న ఘటన నరసరావుపేట మండలం లోని కేతిముక్కల అగ్రహారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్ఐ కిషోర్ తెలిపిన వివరాలు ప్రకారం కేతిముక్కల అగ్రహారం పరిసర ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు గ్రామ సరిహద్దు గల పొలాలలో గుట్టుచప్పుడు కాకుండా కోళ్ల పందెలు ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు కోళ్ల పందెలు ఆడుతున్న స్థావరాలపై దాడులు చేసి 19 ద్విచక్ర వాహనాలను, 18 మంది వ్యక్తులను, రూ 23 వేలు నగదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు మరికొందరు పరారీలో ఉన్నారని, సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. ఎస్.పి కె.శ్రీనివాసరావు, డి.ఎస్.పి కె.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సిఐ రామకఅష్ణ సూచన మేరకు కోడి పందేల స్థావరాలపై నిఘా ఏర్పాటు చేశామని సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పేకాట, కోడి పందేలు, క్రికెట్ బెట్టింగ్ వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. బెట్టింగ్ లు చట్టవ్యతిరేకం అన్నారు. బెట్టింగ్ లను నిలువరించేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా విభాగాన్ని ఏర్పాటు చేశామని ఆ నిఘా విభాగాన్ని జూదరులు కనిపెట్టలేరన్నారు. బెట్టింగ్ కార్యకలాపాల్లో పట్టుబడితే ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందాల స్థావరంపై దాడి చేసి పలువురిని అరెస్టు చేయడం పట్ల రూరల్ సిఐ రామకఅష్ణ డి.ఎస్.పి.కె నాగేశ్వరరావు సిబ్బందిని అభినందించారు.

ఒరీజినల్ పాస్ పోర్ట్ పోయినది, పాస్ పోర్ట్ నెం:G3838270

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామం, డోర్ నెం.2-135 కాపురస్తులు ధనెకుల నాగేశ్వర రావు గారి కుమారుడు **ధనెకుల బ్రహ్మానందం,** సెల్ నెం.**9966263888** వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియ జేయునది ఏమనగా

నేను ది.05-03-2025 తేదిన తాడేపల్లి వద్ద నుంచి ఇంటికి, చిర్రావూరు కరకట్ట రోడ్డు మీద బైకు పై వెళుతున్నప్పుడు మార్గ మద్యంలో **ఒరీజినల్ పాస్ పోర్ట్ పోయినది, పాస్ పోర్ట్ నెం: G3838270.** సదరు పాస్ పోర్ట్ కోసం ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు **ఒరీజినల్ పాస్ పోర్ట్** ఎవరికైనను దొరికినచో పై తెలిపిన అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్టు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చట్టపరమైన చర్యలకు మీరే బాధ్యులు.

చిర్రావూరు,
తారీఖు:12-04-2025

ప్రతిభ చూపిన విద్యార్థులు

ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి - క్రోసూరు

శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తూ, తరుగులేని విజయాలను సొంతం చేసుకున్నారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేరీ సుజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీనియర్ ఇంటర్లో 98శాతం పాస్ పరిచేంతాగేతో 943 (ఎంపీసీ) 936 (బిపిసి) 944 ఏంఏసి , 925 (సిఈసి) గ్రూపుల లో అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్లో 81% పాస్పర్సంటేజి తో 459/440 (ఎంపీసీ) 457/470(బిపిసి) 452/470(ఏం ఏ సి) , 460/500 సి ఈ సి గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించారు. పరీక్షా రాసిన వారు : 104 , ఉత్తీర్ణత సాధించిన వారు : 102 , జూని యర్ ఇంటర్ పరీక్షా రాసిన వారు : 118 , ఉత్తీర్ణత సాధించిన వారు: 95, పి. మనీష , సీనియర్ ఇంటర్ 943/1000, షేక్ మహమ్మద్ రసూల్ : సీనియర్ సిఈసి 925/1000, ఎం .మౌనిక జూనియర్ బిపిసిలో 406/440 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ విజయం పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నట్లు ఈ విజయపు స్ఫూర్తితో రాబోయే విద్యాసంవత్సరంలో ఇంతకంటే మెరుగైన ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ మేరీ సూజన్ తెలియజేశారు. ఉత్తర్ణులైన విద్యార్థులను

ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం గ్రామంలోని పియం శ్రీ ఎపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాల ద్వితీయ ఇంటర్ ఎంపిసిలో జి.శివకోటేశ్వరమ్మ 1000 మార్కులకు గాను 963, పి.రాజేశ్వరి 963, బైపిసిలో ఎం.హారిక 966 సీనియర్ సిఇసిలో ఓ.శివకుమార్ 924, జూనియర్ ఇంటర్ ఎంపిసిలో జి.నవ్యశ్రీ 470 మార్కులకుగాను 452, బైపిసిలో ఎస్.శివ ప్రియాంక 409, సిఇసిలో జివియస్ రోహిత 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించారన్నారు. కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రవినాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రజాశక్తి - వినుకొండ :

సాయి అవినాష్

ఇంటర్మిడియేట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం. సాయి అవినాష్ సి.టీ గ్రూపులో 1000 మార్కులకు గాను 940 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలబడ్డారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో పి.సంతోష్ 935 మార్కులు, ఎంఎల్‌టి విభాగంలో ఎస్.కె.సల్మా 931 మార్కులు, బైపీసీలో ఎస్.కె. సాజని 929 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరంలో 168 మంది హాజరు కాగా 139 మంది 77 తో ఉత్తీర్ణులు అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది అభినందించారు.

మొదటి ఏడాది 65, ద్వితీయ ఏడాది 82 శాతం ఉత్తీర్ణత

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి నీలావతి దేవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం నీలావతి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పల్నాడు జిల్లా నుండి 12,622 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 10,301 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని, 82 శాతంతో రాష్ట్రంలో 12వ స్థానంలో పల్నాడు జిల్లా నిలిచిందని, 16,121 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 10,495 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 65శాతంతో రాష్ట్రంలో పల్నాడు జిల్లా 13వ స్థానంలో నిలిచిందన్నారు.

జిల్లాలో టి. శరణ్య 991 మార్కులతో ప్రథమ స్థానం...

పల్నాడు జిల్లాలో నరసరావుపేట శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు చెందిన టి శరణ్య 991 మార్కులతో జిల్లాల ప్రథమ స్థానంలో నిలిచిందని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నరసరావుపేటలోని విట్ జూనియర్ కాలేజీకి చెందిన డి అభిషేక్ 467 మార్కులతో జిల్లాల ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

పల్నాడు జిల్లాలో ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారని, మొత్తం 724 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 514 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఉత్తీర్ణత శాతం 71 శాతం ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల ఉత్తీర్ణత శాతంలో పల్నాడు జిల్లా 9వ స్థానంలో నిలిచిందని, మొదటి సంవత్సరంలో 870 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 348 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 40 శాతం ఉందన్నారు. రాష్ట్రంలో పల్నాడు జిల్లా 23 వ స్థానంలో నిలిచిందన్నారు. దాచేపల్లి జూనియర్ కళాశాలకు చెందిన డి చిన్మయి సుజాత, దుర్గిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎమ్ ఐ శ్రీ మణికంఠ ఇద్దరూ 970 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారని, మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి డి పవన్ కళ్యాణ్ 454 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో కాకతీయ విజయభేరి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల పెకూరపాడు వారి విద్యార్థుల విజయ దుందుభి మోగించిం ని ఆ కళాశాల ప్రిన్సిపాల్ లలిత బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో వి నందిని సెకండ్ ఎంపీసీ 982, ఎస్.కె హుస్సేన్ బి 973, బి నవ్య సెకండ్ బైపిసి 973. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎస్ కే .ఆయేషా బేగం ఫస్ట్ ఎంపీసీ 461, వై హర్షవర్ధన్ ఫస్ట్ ఎంపీసీ 460, షేక్ హనీఫ్ ఫస్ట్ సీఈసీ నందు 472 మార్కులు సాధిం చారని తెలిపారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ ఎస్ సాంబ శివరావు, సెక్రటరీ అండ్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌బాబు అధ్యాపకులు అభినందించారు.

వి. నందిని

ఇంటర్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. శనివారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 66 మంది హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ లో 77 పరీక్షకు హాజరు కాగా 62మంది ఉత్తీర్ణులు అయినట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జి శైలజ తెలిపారు. సీనియర్ ఇంటర్లో బైపీసీలో పి శరణ్య 949 మార్కులు సాధించింది ఎంపీసీలో సిహెచ్ ఝాన్సీ 955, కె అఖిల ఎంపీసీలో 953 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం లో బైపీసీలో బి ఎస్తేరురాణి 428, ఏ మహిత ఎంపీసీలో 453 మార్కులు సాధించారు. జూనియర్ సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శైలజ అభినందించారు.

పి శరణ్య ఝాన్సీ ఎస్తేరు రాణి మహిత

వాగ్దేవి విద్యార్థుల విజయ దుందుభి

ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సష్టించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు అన్నారు. జూనియర్ ఇంటర్‌లో ఓగిబోయిన వెంకటేష్ 465/470, బత్తుల మౌనిక 464/470, కుందురు యశ్వంత్ 464/470, 464/470, 464/470, ఇంకా 450 నుండి 465లోపు సుమారు 100 మంది మార్కులు సాధించారన్నారు. బైపిసిలో వంకుడావత్ సంతోష్ నాయక్ 970/ 1000, సి.ఇ.సిలో కంచర్ల చంద్రశేఖర్ 915/1000, సీనియర్ ఇంటర్లో కుంచాల శ్రావణాంజలి 989/1000, గుండాల సిరి 986/1000, కోలకుట్ల మహేష్‌బాబు 979/1000 ఇంకా 950 నుండి 989 మధ్య 136 మంది, జూనియర్ ఇంటర్ 92శాతం, సీనియర్ ఇంటర్ 94శాతం ఉత్తీర్ణతా శాతంతో పట్టణ స్థాయిలో మొదటి స్థానం సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కష్ణారావు, పి.వి.అచ్యుతరావు విద్యార్థులను అభినందించారు.

ఫలితాల్లో ప్రథమం వివేకానంద జూనియర్ కళాశాల

ప్రజాశక్తి - పెదకూరపాడు

కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

తేజ

బషీరా

మండలంలోని శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీ విద్యార్థులు మరోసారి ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రథమ స్థానం సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. ఎంపీసీ రెండో సంవత్సరం ఫలితాల్లో జి.తేజ 984 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. వరుసగా నాగవర్ధని 974, దేవిశ్రీ 974, మణికంఠ 973తో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. బైపిసి రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ ఫలితాలలో స్వాతిక 980 మార్కులు సాధించి పెదకూరపాడు ప్రాంతంలో రికార్డు సష్టించిందన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో బషీర 462 మార్కులతో మండలంలో నెంబర్ వన్‌గా విజయం సాధించారన్నారు. యామిని 459 మార్కులు, శ్రావణి 4 57 మార్కులతో విజయం సాధించారన్నారు. బైపీసీ మొదటి సంవత్సర ఫలితాలలో అలేఖ్య 423 మార్కులు, జితేంద్ర 418 మార్కులు శివ లోకేష్ 405 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఇంటర్మీడియట్ రెండవ 99 శాతం ఉత్తీర్ణత, మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 96శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాల టాపర్‌కు రూ. 10వేలు బహుమతి, బెస్ట్ విద్యార్థికి రూ.5వేలు బహుమతి ప్రిన్సిపల్ శిరీష అందించారు. అత్యుత్తమ మార్కులు సాధించడానికి కృషి చేసిన కళాశాల లెక్చరర్స్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిచిన కళాశాల యాజమాన్యం

కృష్ణవేణి జూనియర్ కళాశాల విజయ బావుటా

ప్రజాశక్తి - వినుకొండ:

ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్దులు విజయబేరి మ్రోగించినట్లు ప్రిన్సిపాల్. ఎం.వి. ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఏ.వి.ఎన్ ప్రజ్ఞా 987/1000, జి నరేంద్ర 984,పి. లక్ష్మి భవాని 979, జి. శృతి 975, బైపీసీ విభాగంలో : డి. నాగ తేజశ్రీ 982, ఎం. వాగ్య నాయక్ 972, సిఇసి ఎస్. శ్రీలక్ష్మి 942,కె. హరికా 940, జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎస్.కె సమీనా 465/470,జి.వి యామిని 465, ఎస్.కె గౌస్ బాబు 464, ఎస్.కె. సుహానా తస్లీమ్ 463, సిహెచ్. హసీనా 463,ఎ. మోక్షజ్ఞ 463,సిహెచ్. అస్మా 461, పి. నందిని 460, జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్. అమ్రుతా 432/440, ఎస్.కె. షీమా కౌసర్ 431/440, జూనియర్ సిఇసి విభాగంలో ఎస్. జయం 470/500 పి. జాన్‌వెస్లీ 464/500 ఎస్.కె. అమీషా 453/500 జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ చూపిన విద్యార్థులను దుశ్శువా, పూలమాలలతో సత్కరించి మెడల్స్ అందజేశారు. కళాశాల డైరెక్టర్ బి.లింగారావు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతిభ చాటిన ఏపీమోడల్ విద్యార్థులు

ప్రజాశక్తి - నాదెండ్ల

ఇంటర్ పరీక్షల ఫలితాలు నాదెండ్ల మండలం లోని ఏపీ మోడల్ పాఠశాల చిరుమామిళ్ల సీనియర్ ఇంటర్ 86 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు జూనియర్ ఇంటర్‌లో 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 71 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ వాణి తెలిపారు అదేవిధంగా కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో జూనియర్ ఇంటర్లో 32 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాక 21 మంది ఉత్తీర్ణులయ్యారు సీనియర్ ఇంటర్లో 23 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత తెలిపారు

ఇంటర్ ఫలితాలలో తగ్గిన ఉత్తీర్ణత శాతం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గిపోయింది.ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 38 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 37 మంది హాజరవ్వగా 14 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 28 మంది హాజరవగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎం నాగలక్ష్మి ఎంపీసీ గ్రూపులో 434 మార్కులు, పి సౌజన్య ఎంపీసీ గ్రూపులో 424 మార్కులు, బి బాబు సిఇసి గ్రూపులో 422 అత్యధిక మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను షేక్ వర్షిని 945, బి శివపార్వతి 916, సిహెచ్ నంద గోపి 869 అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సునీల్ తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో ఎంఈసి గ్రూపులో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 20మంది విద్యార్థినిలకు ఇద్దరు ఉత్తీర్ణత సాధించగా 10 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు 5 మందికి ఇద్దరు ఉత్తీర్ణత సాధించగా 40 శాతం ఉత్తీర్ణత నమోదయినట్లు ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో నిర్మల జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంగళగిరి పట్నంలోని కొత్తపేటలో గల నిర్మల జూనియర్ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల డైరెక్టర్ వివి ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ మేరకు కళాశాల ఆవరణలో మాట్లాడారు సీనియర్ ఎంపీసీలో టీ తులసి 1000 మార్కులు గాను 970 మార్కులు, షేక్ షహీన్ 1000 మార్కులు గాను 961 మార్కులు, షేక్ ఆయుబ్ 1000 మార్కులు గాను 961 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. సీనియర్ బైపీసీలో సిహెచ్ సుకన్య 1000 మార్కులు గాను 946 మార్కులు, దివ్యశ్రీ 946 మార్కులు, వి దిలీప్ కుమార్ 934 మార్కులు సాగించినట్లుగా తెలిపారు. సీనియర్ సిఇసిలో ఎం గాయత్రి 950 మార్కులు, ఎం దివ్య 780 మార్కులు, డి రుచిర్ 779 మార్కులు, జూనియర్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో ఎం ఉదయ్ 449 మార్కులు, జి సంగీత 440 మార్కులు, పి జకీర్ హాసిన్ ఖాన్ 426 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ బైపీసీలో ఎస్ రోషిని 430 మార్కులు, బి శ్రీదేవి 405 మార్కులు, షేక్ యాస్మిన్ 396 మార్కులు, జూనియర్ ఇంటర్ సీఈసీ లో 500 మార్కులు గాను ఎం సమీనా %ఖుఎఖుంంబఎ% 476 మార్కులు, డి రితిక 470 మార్కులు, వై దీప్తి 446 మార్కులు, సిహెచ్ రమ్యశ్రీ 446 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. ఈ ఫలితాలు రావడానికి కఅషిచేసిన అధ్యాపకులకు, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నట్లుగా తెలిపారు.

నిర్మల జూనియర్ కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో కాలేజీ యాజమాన్యం

శ్రీ నల్లంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో..

పట్నంలోని శ్రీ నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ ఎం ఎల్ టి గ్రూపులో పి మధులత 921 మార్కులు, టీ వినీల 868 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. ఎంపీహెచ్డబ్ల్యు గ్రూపులో కె నవ్య 825 మార్కులు, పి సఅజనా కుమారి 794 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. జూనియర్ ఎం ఎల్ టి గ్రూపులో జి సుస్మిత 45 మార్కులు, వి పద్మ 436 మార్కులు, జూనియర్ ఎంపీహెచ్డబ్ల్యు గ్రూపులో కె రమ్య 470 మార్కులు, కె కావ్య నాగలక్ష్మి 447 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.

విష్ణు జూనియర్ కళాశాలలో

మంగళగిరిలో గల విష్ణు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ టి మనోజ్ కుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసి గ్రూపులో ఈ మాధురి 983 మార్కులు, ఏ తులసి ఎంపీసీలో 978 మార్కులు, బైపీసీలో జూనియర్ ఇంటర్ ఫలితాల్లో పి పూజిత 430 మార్కులు, ఎంపీసీలో జి లక్ష్మీ మధులిక 463 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రతినిధులు వి శ్రీకాంత్, వి సౌజన్య, పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీలో దీప్తి అత్యుత్తమ ఫలితం.

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి గ్రూపులో వై దీప్తి అత్యుత్తమ ఫలితం సాధించడం జరిగింది. దీప్తి రెగ్యులర్గా ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి వరకు చదివి, పేదరికంలో ఉండి చదవలేకపోయింది. గత సంవత్సరం డైరెక్ట్ గా దూరవిద్య ద్వారా పదవ తరగతి 250 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సంవత్సరం సిఇసి ప్రథమ సంవత్సరం చదివి 500 మార్కులు గాను 446 మార్కులు సాధించడం జరిగింది. దీప్తిని కళాశాల యాజమాన్యం అభినందించింది.

సత్తా చాటిన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం, ఆధ్యాపకులు

ఇంటర్ ఫలితాల్లో వివేక విజయ దుందుబి

ప్రజాశక్తి - తెనాలి

ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో పట్టణానికి చెందిన వివేక విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను ఎంపీసీ విభాగంలో షేక్ ఫరీదా989, బైపీసీలో వాణి వజ్రం 981, ఎం ఇ సి లో సిహెచ్ గురు లావణ్య 978 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్లో 470 మార్కులకు గాను ఎంపీసీలో పి కఅష్ణప్రియ 467 మార్కులు, బైపీసీలో 440 కి 430, ఎంఈసిలో 500 కు గాను మిస్బా, లిఖిత 482 మార్కులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్స్ జ్యోతి, శ్రీనివాస్, సునీల్, సీఈవో ఉదయ్ కిరణ్, సిబ్బంది బి ప్రభాకరరెడ్డి, మురళి, రాంబాబు, ఠాగూర్ అభినందించారు.

వి.జె.విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో వి జె జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ శనివారం తెలిపారు. సీనియర్ ఇంటర్ఎంపీసీ విభాగంలో జన్నాదుల వెంకట నాగ అమఅత 987/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, వెనిగళ్ళ అనూష 980/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని,బైపీసీ విభాగంలో పి. వెంకట శారదాంబ 949/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎస్ చరణ్ తేజ 945/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, జి వెంకట సాయి లోకేష్ 945/1000మార్కులతో ద్వితీయ స్థానాన్ని ఎంఇసి విభాగంలో కె కీర్తి నాగసాయి 947/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని ,టి శ్రీకర్ ఆనంద్ 905/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, హెచ్ ఈ సి విభాగంలో జి రమ్య 959/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని, సీఈసీ విభాగంలో బి ప్రవల్లిక 963/1000 మార్కులతో ప్రథమ స్థానాన్ని,డి ఆశ్రిత 848/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించినట్లుగా తెలిపారు.

జూనియర్ ఇంటర్ ఫలితాల్లో..

ఎంపీసీ విభాగంలోఎన్ బిందు పల్లవి 464/470 మార్కులతో ప్రథమ స్థానాన్ని,వి హాసిని 460/470 మార్కులతో ద్వితీయ స్థానాన్ని,బైపీసీ విభాగంలో కె. వెంకట నాగ హేమ్ సాయి 427/440 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఎన్. శ్రీ ఉపేంద్ర 424/440 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ఎంఈసి విభాగంలో ఏ రాకేష్ సాయి తేజ 480/500 మార్కులతో ప్రథమ స్థానాన్ని,సిహెచ్ భువనలక్ష్మి 476/500 మార్కులతో ద్వితీయ స్థానాన్ని,సీఈసీ విభాగంలోకె చరణ్య 471 / 500 మార్కులతో ప్రథమ స్థానాన్ని,కె జయశ్రీ 466 / 500 మార్కులతో ద్వితీయ స్థానాన్ని పొందారని రాజశేఖర్ తెలియజేశారు. ఈ ఘన విజయాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, సహకరించిన అధ్యాపక సిబ్బందికి, తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ అవ్వారి సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావువైస్ ప్రిన్సిపల్ జి. లక్ష్మి అభినందనలు తెలియజేసినట్లుగా రాజశేఖర్ తెలిపారు.



జూనియర్ ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని బిందుపల్లవి, సీనియర్ ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి నాగ అమృత

విజయఢంకా మోగించిన ఎన్ఆర్ఐ కళాశాల

ప్రజాశక్తి - తెనాలిరూరల్

శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెనాలి ఎన్ఆర్ఐ కళాశాల విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎన్ మనస్విని, ఎం మధు వర్షిణి, ఆర్ నందిత సరోజ, పి సామ్యశ్రీ, ఆర్ ప్రసన్న కుమార్ లు 466 మార్కులు సాధించి తెనాలి పట్టణంలో అగ్రస్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో 440 మర్కులకు గాను షేక్ మనీషా 436 మర్కులు, డి ఐశ్వర్య, పి హర్ష వర్ధన్, షేక్ రేష్మ 432 మార్కులు, పి ఇందు సాయి, వై వెంకట కావ్య 431 మార్కులు సాధించి తెనాలి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంఈసి విభాగంలో 500 మార్కులకు గాను ఎం హారిక 480 మార్కులు, సిఈసి విభాగంలో 500 మార్కులకు గాను పి మణి మేఘన 485 మార్కులు, ఎం అక్షయ 477 మార్కులు సాంధించి ఆర్ట్స్ విభాగంలో పట్టణంలో విజయకేతనం ఎగురవేశారు . సీనియర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకుగాను ఎం సోహిత్ కుమార్ 988 మార్కులు, ఎం పూజిత 987 మార్కులు సాధించి తెనాలి పట్టణంలో అగ్రస్థానంలో నిలిచారు. సీనియర్ బైపిసి విభాగంలో 1000 మర్కులకు గాను కె మౌనిక 986 మార్కులు, డి రిస్వా 984 మార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసి విభాంగంలో ఎం.లక్ష్మి దర్గా వైష్ణవి 1000 మార్కులకు గాను 928, సీనియర్ సిఈసి విభాగంలో జి మేఘన 803 మార్కులు సాధించి తెనాలి పట్టణానికి తిరుగులేని విజయాన్ని అంధించారు. దీంతో పాటుగా జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులు గాను ఐదుగురు విద్యార్థులు 466 మార్కులు, ఐదుగురు 465 మార్కులు, తొమ్మిది మందికి 464 మార్కులు, ఏడుగురికి 463 మార్కులు, ఐదుగురికి 462 మార్కులు, ఆరుగురికి 461 మార్కులు, 37 మందికి పైగా 460 మార్కులు సాధించారు. జూనియర్ బైపిసి విభాగంలో ఆరుగురు 430 మార్కులు సాధించగా, 11 మంది 425 మార్కులు, 19 మంది 420 మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ ఎంపిసి విభాగంలో నలుగురు 985 సాధించారు. 13 మంది విద్యార్థులు 980 మార్కులు, 51 మంది 970 మార్కులు సాధించారు, సీనియర్ బైపిసి విభాగంలో 985 మార్కులు ఒకరికి, ముగ్గురికి 980 మార్కులు, ఏడుగురికి 970 పార్కులు సాధించారు. సీనియర్ ఎంఈసి విభాగంలో 1000 మార్కులకు గాను 928 మార్కులు, సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులు గాను 83 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిణి, విద్యార్థులను కళాశాల సీఈవో సిహెచ్ ఉమామహేశ్వరరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె కఅష్ణారెడ్డి, ఎస్ శివన్నారాయణ, పి కిషోర్, కె సురేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం లాజర్, తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఇంటర్ విద్యార్థులు హేమీమా, గుణప్రియ, ప్రగతి

జూనియర్ విద్యార్థులు మౌనిక, అన్నామణి, సన్నీ

ఓకేషనల్ ఫలితాల్లో సెయింట్ పాల్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తెనాలి

ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో స్థానిక మిషన్ కాంపౌండ్ లోని సెయింట్ పాల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్ లో 1000 మార్కులకు గాను వెటర్నరీ అండ్ డైరీయింగ్ కోర్సులో డి హెమీమా 923, నర్సింగ్ లో గుణప్రియ 868, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో డి ప్రగతి 834 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 500 మార్కులకు గాను నర్సింగ్లో టి మౌనిక 414, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో ఎస్ అన్నామణి 430, వెటర్నరీ అండ్ డైరీయింగ్ కోర్సులో ఆర్ సన్ని 398 మార్కులు సాధించారు. సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎం.ఎ లింకన్ బాబు, కరస్పాండెంట్ ఆర్ షీలా సుజని, అధ్యాపకులు డాక్టర్ స్వేచ్ఛ, కీర్తి అబ్రహం అభినందించారు.

నేషనల్ వోకేషనల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - మంగళగిరి

ఎంపీహెచ్డబ్ల్యు గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన కావ్యాంజలి, ఎంఎల్టి గ్రూపులో అత్యధిక మార్కుల సాధించిన ఎం.మనోజ్

మంగళగిరి పట్టణంలో టిప్పర్ల బజార్లో గల నేషనల్ ఒకేషనల్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కాకుమాను సౌజన్య ప్రేమ తెపలిపారు. ఎంపీహెచ్డబ్ల్యు కోర్సులో యం. కావ్యాంజలి 472/500 టౌన్ మొదటి స్థానంలో, యం.ఎల్.టి కోర్సులో యం.మనోజ్ 445/500 టౌన్ రెండవ స్థానం లోనూ నిలిచినట్లుగా ఆమె తెలిపారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి మార్కులు సాధించారని తెలియజేశారు. మొత్తం పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 400 మార్కులు పై బడి 12 మంది, 300 మార్కులు పైబడి 36 మంది సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లి తండ్రులకు అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపినట్లుగా చెప్పారు.

శ్యామల, నజ్మా, టి.శ్యామ్ సోని

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల చేబ్రోలులో 47 మంది విద్యార్థులు సీనియర్ ఇంటర్ పరీక్షలు రాయగా 43 మంది విద్యార్డులు , అలానే 58 మంది జూనియర్ ఇంటర్ పరీక్షలు రాయగా వీరిలో 53 మంది ఉత్తీర్ణత సాధించి సాధించారు . జూనియర్ ఇంటరు లో 91% విద్యార్థులు , అలాగే 91% జూనియర్ ఇంటర్లో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ కె సుచరిత తెలిపారు. సీనియర్ ఇంటర్ పి నజ్మా 962 మార్కులు, జి శ్యామల 920 మార్కులు, డి గణేష్ 566 మార్కులు సాధించారు.జూనియర్ ఇంటర్లో బి లక్ష్మి ప్రియ 440 మార్కులు , పి ఇంతియాజ్ 420 మార్కులు , ఐ కళ్యాణి 397 మార్కులు , వై జ్యోతిక 300 మార్కులు సాధించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

శ్రీ చైతన్య విద్యార్థుల్ని అభినందించిన ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్యపాఠశాల విద్యార్థులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అభినందించారు. ఐ.ఎన్.టీ.ఎస్.ఓ లెవల్-2 ఒలంపియాడ్ పరీక్షల్లో గ్రాండ్ ప్రైజ్ సాధించిన మీనా హర్షిత, మొదటి బహుమతి పొందిన భైరా యశ్వంత్, వారి తల్లిదండ్రులు ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిశారు. చిన్నారుల ప్రతిభ గురించి తెలుసుకున్న ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిన్న వయసులో అద్భుత మేథస్సుతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. తల్లిదండ్రుల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించి, పిల్లల్ని బాగా చదవించి ఉన్నత స్థానాల్లో నిలపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎన్.అంజయ్య, జీ.అప్పాజీ, కే. శ్రీనివాస్, బి.మహేష్, యన్. సంధ్య పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల

నరసింహారావు రూ.7.09 వితరణ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలం లింగారావుపాలెం వాసి నంబూరి నరసింహారావు(చార్టెడ్ ఎకౌంటెంట్) గ్రామంలోని హిందూ మహాప్రస్థానం అభివృద్ధికి ఆయన సొంత నిధులు రూ.7.09 లక్షలు వితరణ చేశాడు. ఆనిధులతో స్మశానవాటికలో శివుడు, సత్యహరిచంద్రుడు విగ్రహాలు ఏర్పాటు చేశారు అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన రెండు ప్రత్యేక గదులు, నీటి వసతి కోసం విద్యుత్తు మీటర్, నీటి పైపులైన్, నీరు నిల్వ చేసే సంపు నిర్మించారు. దాత నంబూరి నరసింహారావు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు శనివారం విగ్రహాలు ఆవిష్కరించి, నూతన గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు అలోకం పెద్దబ్బయ్య, కట్టా శ్రీహరిరావు, నంబూరి తులశయ్య, కృష్ణారావు, తోకల రాఘవయ్య, మాబు సుబానీ, తోకల శ్రీనివాసరావు, రాజేష్ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ డి.వెంకటేశ్వర్లు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి-ఈపూరు

మాదకద్రవ్యాలు,నాటు సారాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో శనివారం నవోదయం-2లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం, నాటు సారాయి, మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ఫలితాలను వివరించారు. అనంతరం రొంపిచర్ల మండలంలోని ఆరేపల్లి గ్రామం శ్రీలక్ష్మీ వైన్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని దుకాణాల నిర్వహకులకు సూచించారు. ఎక్సైజ్ ఎస్సై కె శ్రీనివాసరావు సిబ్బంది ఉన్నారు.

24వ రోజుకు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాజంలో అన్ని రకాల దోపిడీ, అణిచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సిఐటియు ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించిందని అదే మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిఐటియు మండల నాయకులు షేక్. సిలార్ మసూద్ అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 24వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ నెల మొత్తం పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని తాము ఆప్కాస్ ఉన్నప్పటికీ సమాన పనికి

భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

సమాన వేతనం రూ.21 వేలు ఎందుకివ్వరని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకునిగా ఉన్న సమయంలో తమ ు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ నేడు ఆ వైపు వెళుతూ మొహం చాటేస్తున్నారని సమస్య పరిష్కరించాలని విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో కార్మికులు జీవరత్నం, వీరకుమార్, నరసింహా రావు, నవీన్, కృపారావు, సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్బాషా, సాంబయ్య, జగన్నాథం, సాల్మన్, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మి పాల్గొన్నారు.

శ్రీరామప్ప దేవాలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - మాచర్ల :

పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక శ్రీ రామప్ప దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు.పూజల్లో పాల్గోనేందుకు ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో తరలి వచ్చారు. ఆయనకు ఆలయ శాశ్వత సేవా కమిటీ సభ్యులు, పురోహితులు గోవు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామప్ప దేవాలయంలో స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో రుద్రాభిషేకాలు నిర్వహించి, అమ్మవార్లకు కుంకుమ పూజ, హోమాలు చేశారు. ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభారాణిలు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, బంగారు మంగళసూత్రాలను సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. సేవా కమిటీ సభ్యులు బంగారు మంగళసూత్రాలను మరో అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీ

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

మణి శోభారాణి, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావును కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కమీషనర్ డి వేణుబాబు, దేశం పార్టీ నాయకులు పంగులూరి పుల్లయ్య, కంభంపాటి అనిల్‌కుమార్, కజ్జం సైదయ్య, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, శివ, సినిమా హాల్ జాని, షేక్ అన్వర్ బాషా, చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు. పట్టణ సిఐ ప్రభాకరరావు, అర్బన్ ఎస్ఐ సంధ్యారాణిల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

అక్రమ కేసులను ఖండిస్తూ పలు జర్నలిస్టుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాక్షి దినపత్రిక సంపాదకులు ధనుంజయరెడ్డితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ఆరుగురు జర్నలిస్టులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియు డబ్ల్యూజె) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు నంద్యాల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నరసరావుపేట కలెక్టరేట్ వద్ద, జిల్లా పోలీసు కార్యాలయం వద్ద జర్నలిస్ట్ లతో కలిసి నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాచర్ల మండలంలో జరిగిన పి.హరిశ్చంద్ర హత్య కేసు ప్రచురణ వార్త కారణంగా సమాజంలో వైషమ్యాలు పెచ్చరిల్లుతాయనే సాకుతో కేసు బనాయించటం అక్రమమని, హంతకులను పట్టుకుని శిక్షించాల్సిన పోలీసులు ఆ పనికి బదులుగా ఇటువంటి అక్రమ కేసులు బనాయించటం సమంజసం కాదన్నారు. పల్నా డు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రమణా రెడ్డి మాట్లాడుతూ మీడియాను, జర్నలిస్టులను భయభ్రాంతు లకు గురిచేసే వైఖరిని పోలీసులు అనుసరించటం సరికాదని నేరానికి బాధ్యులైన వారిని శిక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదే సమయంలో సరైన సమాచారం నిష్పాక్షికంగా అందించే ఖచ్చితమైన వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపి జేడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎన్ ప్రసాద్ అధిక సంఖ్యలో పాల్గొన్న జర్నలిస్టులు అక్రమ కేసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అక్రమ తవ్వకాలకు గురవుతోన్న కరకట్టను కాపాడండి

తహాశీల్దార్‌కు నల్లమడ రైతు సంఘం విజ్ఞప్తి

ట్రాక్టర్లలో తరలిస్తున్న మట్టి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అక్రమ తవ్వకాలకు గురవుతున్న కరకట్టను కాపాడాలని రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు శనివారం తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చిలకలూరిపేట డంపింగ్ యార్డు పక్కనే ఉన్న ఓగేరు వాగు కరకట్ట మట్టిని ప్రొక్లయినర్‌తో అక్రమంగా తవ్వి ట్రాక్టర్లల ద్వారా తరలించుకు పోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఓగేరు వాగుకు వరదల ప్రభావం ఎక్కువగా వున్నందున వాగు కట్టలను పెంచి వరదలు నివారించాలని గతంలో రైతులు ఆందోళన చేయడంతో వాగు కట్టలను పెంచారన్నారు. ఇపుడు పెంచిన వాగుకట్టలను మట్టి తవ్వి బలహీన పరిస్తే ఎట్లా అని ప్రశ్నించారు. కొద్ది వరదకే అక్కడక్కడ ఈ కరకట్టకు కోతలు పడతాయన్నారు. వాగుకి గళ్ళు పడి వరదలు వస్తే, గళ్ళు పూడ్చటానికి ప్రస్తుత పరిస్థితుల్లో మట్టికూడా దొరకదన్నారు. జేసీబీలతో మట్టిని తవ్వుతున్నారు.. అమ్ముకుంటున్నారు.. అయిన అధికారులకు పట్టటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కరకట్టలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, మట్టిని తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుసుకోవాలని కోరారు.

ప్రత్తిపాటిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రత్తిపాటిని మర్యాద పూర్వకంగా కలసిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

2025-2026 సంవత్సరానికి సంబంధించిన చిలకలూరిపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులుగా జీవీహెచ్ఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాసరావు, సెక్రటరీగా పమిడి. రాజకుమార్, జాయింట్ సెక్రటరీగా షేక్. సైదావలి, ట్రెజరర్ జి. శివరామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం వారు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతిపాటి కొత్తగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రత్తిపాటిని కలిసిన వారిలో టీడీపీ లీగల్ సెల్ సభ్యు లైన బి. కోటేశ్వరరావు, ఈ.బ్రహ్మానందం, ఎస్. శివకుమార్, పి.యస్. జాన్, టి. రవీంద్ర, జి. శ్రీనివాసరావు, న్యాయవాదులు ఉన్నారు.

పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - మాచర్ల

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఉచిత నారాయణ సేవలో భాగంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి వెల్దుర్తి ఎస్సై సమందరవలి కుమార్తె ఎస్.కె అయేషా పుట్టినరోజు సందర్భం గా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి శనివారం తెలిపారు. సమందరవల్లి మాట్లాడుతూ అనాథలకు, వృద్ధులకు, యాచకులకు అన్నదానం చేయటం ఆనందంగా ఉందన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వివిధ రకాల వ్యాధులకు గురై చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 14 మంది లబ్ధిదారులకు రూ 9.56 లక్షల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపత్కాలలో పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

పిన్నెల్లి మీ అవినీతి, దందాలపై బహిరంగ చర్చకు సిద్ధమా? : ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల రూరల్ : జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మాచర్ల నియోజకవర్గంలో జరిగిన ఆరాచకం, గతంలో ఎప్పుడు జరగలేదని, నియోజకవర్గాన్ని రావణకాష్టాంలా చేసి, పిన్నెల్లి సోదరులు ఇద్దరు చలి మంటలు కాసుకున్నారని ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే ఎంపి శ్రీక్రిష్టాదేవరాయులు నర్సరావుపేట పార్లమెంట్‌కు దొరకటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఆరాచాకాలు, దోపిడిలు, దుర్మార్గాలే జీవితాశయాలుగా నియోజకవర్గాన్ని అడ్డగోలుగా దోచుకున్న పిన్నెల్లి నీవు శ్రీక్రిష్ణదేవరాయులను విమర్శించటం హస్యాస్పదంగా ఉంద న్నారు. పిన్నెల్లి నీవు చేసిన ఆక్రమాలు, ఆరాచకాలపై నా వద్ద చిట్టా ఉంది, దమ్ము ఉంటే బహిరంగ చర్చకురా మాట్లాదామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కొమెర దుర్గారావు, శివ, కజ్జం సైదయ్య, మున్నా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - రెంటచింతల

శనివారం వెలువడిన ఇంటర్ ఫలితాలు కేజీబీవీ 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ రాజకుమారి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 35 మంది పరీక్షలు హాజరవుగా 27మంది ఉత్తీర్ణత సాధించి 72శాతం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18 మంది హాజరు కాగా 17 మంది ఉత్తీర్ణత సాధించగా 89శాతం సాధించినట్లు ఆమె తెలిపారు మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 432 మార్కులు, సెకండ్ ఇయర్‌లో దొడ్డ నందిని 935 మార్కులు వచ్చాయన్నారు. సెకండ్ ఇయర్‌లో 15మంది పరీక్షలకు హాజరయ్యారనీ, 68శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె. పాపయ్య తెలిపారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మెకు ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ మద్దతు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె శనివారం నాటికి ఆరవ రోజు చేరింది. సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఎయిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె బుజ్జి బాబులు సందర్శించి మద్దతు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నెలకు 12,500 రూపాయలు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, అయినప్పటికీ రెండు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు.

సమ్మె శిబిరంలో ఉన్న క్లాప్ ఆటో డ్రైవర్లు, సిఐటియు నాయకులు, ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

వేతనాలు చెల్లింపుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కనీసం నెలకు 24500 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ఆరు రోజులుగా జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ స్పందించడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కలగజేసుకొని వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిమ్స్ లో కూడా పనిచేసే కార్మికులను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులంతా సంఘటితంగా ఉండి మరల పనిలోకి యాజమాన్యం తీసుకోవడం జరిగిందని అన్నారు. సంఘటితంగా కార్మిక వర్గం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహాన్, జె శ్రీకాంత్, ఆర్ కఅష్ణ, ఎయిమ్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పీస్ సంజీవ్ కుమారి, కె రాజమోహన్, ఏ రవికుమార్, జి వేణు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

ప్రకఅతి వైపరీత్యాలతో పాటు ధర లేక నిమ్మ రైతులు నష్టపోతున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో నిమ్మ రైతులతో ఆయన మాట్లాడారు. రైతులు నష్టపోతున్న విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్, జనవరి ఫిబ్రవరి మాసాలలో మంచు కారణంగా పూత రాలిపోయి దిగుబడి తగ్గిందని, ఎగువ రాష్ట్రాల్లో వర్షాల కారణంగా నిమ్మ సాగు విస్తీర్ణం పెరిగి, దిగుబడి కూడా పెరగడంతో ఇక్కడ ధర పతనమైందని రైతులు వాపోయారన్నారు. కార్యక్రమంలో రైతులు కంచి కఅష్ణ, ఉండవల్లి శేషగిరిరావు, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ అహ్మద్, రవీంద్రబాబు వెలగ ఆదినారాయణ, అడపాల వెంకయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తెనాలి

రాజధాని ప్రాంతంలో భాగమైన తెనాలి అభివఅద్ధికి ప్రత్యామ్నాయ రోడ్లు అనివార్యమని పట్టణ పరిసర ప్రాంత అభివఅద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివ కోటేశ్వరరావు అన్నారు. అయితా నగర్ కూడలి నుంచి గోలి డొంక, కొత్తపాలెం మీదుగా బుర్రిపాలెం రోడ్డులో కలిసే విధంగా రోడ్డు నిర్మాణం జరిగితే ట్రాఫిక్‌ను పట్టణంతో పని లేకుండా మళ్ళించవచ్చునన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమస్యపై దఅష్టి సారించాలని కోరారు. సమావేశంలో సంఘ సభ్యులు రావూరి శివశంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, నారాయణ కమల కుమార్, కొమ్ము అబ్రహం లింకన్, చెరుకూరి శివరామయ్య, సాతులూరి రమేష్, మాచిరాజు రామకఅష్ణమూర్తి, కొల్లిపర బాబు ప్రసాద్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను కూటమి నాయకులు శనివారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. 12వ వార్డులో అద్దంకి చంద్రశేఖర రావు గారికి 91,151/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇవ్వడం జరిగింది.అలాగే 13వ వార్డు చెందిన మేకల పూజకి 1,10,000/- రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు షేక్ దుబాయ్ మస్తాన్, 13వ వార్డు అధ్యక్షుడు కాకమన్ కుమార్ మంగళగిరి మైనార్టీ కమిటీ నాయకులు ఎస్కే సైదా పట్టణ మైనార్టీ నాయకులు ఇంతియజ్,మైనార్టీ అధ్యక్షుడు షేక్ చాంద్ భాష, పట్టణ కార్యనిర్వహన కార్యదర్శి శక్తాలురు శ్రీను, షేక్ బాజీ,ఈమని శివ నాగేశ్వరావు, బబ్లు, శీను, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ సవరణ బిల్లు

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వక్ఫ్ సవరణ చట్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ జరిగింది. మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్ లోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, నాన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ మహమ్మద్ యూసఫ్‌లు మాట్లాడారు. దేశంలో మైనార్టీల పరిస్థితి

పాత బస్టాండ్ సెంటర్లో సీపీఐ నాయకుల నిరసన

దీనాతి దీనంగా ఉందని జస్టిస్ సత్యానంద్ కమిటీ చెప్పినప్పుడు మైనార్టీలను ఉద్ధరిస్తామని అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం మైనార్టీల హక్కులను హరిస్తూ దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఉయ్యాల సత్యనారాయణ, దొడ్డి ఈశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, రంగా,ధను, బేగ్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ఎఐ ఎమర్జింగ్ టెక్నాలజీలపై జాతీయ సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఎంబిఎ విభాగం అద్వర్యంలో కఅత్రిమ మేధస్సు ఎమర్జింగ్ టెక్నాలజీల యుగంలో స్థిరమైన నిర్వహణ అనే అంశంపైన జాతీయ స్థాయి సదస్సును శనివారం ఘనంగా నిర్వహించారు. సమావేశం యొక్క లక్ష్యాలను సదస్సు కన్వీనర్ డాక్టర్ కె ఎస్ వెంకటేశ్వర కుమార్ వివరించారు. ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఎస్ రమేష్ బాబు అతిథులకు స్వాగతం పలికి, సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మానవ చరిత్రలో కీలకమైన దశలో ఉన్నామన్నారు. సాంకేతికత, స్థిరత్వం యొక్క డైనమిక్ ఖండనపై ఉద్దేశపూర్వకంగా విద్యావేత్తలు, పరిశ్రమల నాయకులు, విధాన రూపకర్తలందరూ ఒకే వేదిక పైన చేరడం శుభపరిణామన్నారు. యుకెకు చెందిన లియో గ్లోబల్ ఓవర్సీస్ అంతర్జాతీయ డైరెక్టర్ డేవిడ్ ఫాలన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్గోమెన్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కమల్ జైన్, సస్టైనబిలిటీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన నిపుణుడు సురేష్ పళనిసామి, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం కిషోర్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తుకోసం సిద్ధంగా ఉన్న నాయకులను రూపొందించడంలో అకడమిక్ యొక్క కీలక పాత్రను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెండు టెక్నికల్ కార్యక్రమాలు, ప్యానెల్ చర్చా వేదికలు పేపర్ ప్రెజెంటేషన్‌లు, దేశవ్యాప్తంగా డ్రాయింగ్ పార్టిసిపేషన్‌లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖర రావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బా రావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఎస్ రమేష్ బాబు, సదస్సు కన్వీనర్ డాక్టర్ కె ఎస్ వెంకటేశ్వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

130 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు చట్ట ప్రకారం న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 130 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వై.యెహెూషువ, కె ఆదినారాయణ, సిహెచ్ పిచ్చయ్య, ఎన్ సుబ్బారావు, కె హగ్గయ్య కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, ఎం గురవయ్య, ఎండి రహీం తుల్లా, ఇస్మాయిల్, టీ నాగేశ్వరరావు, శివకుమారి, వి లక్ష్మి, డి రమణ, డి సువర్చలాదేవి, యు రమణ, డి మల్లేశ్వరి, ఎం శారద, ఈ చార మ్మ, వై రమాదేవి, టి దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

భోగి కోటేశ్వరరావుకి సత్కారం

ప్రజాశక్తి- తాడేపల్లి

మంగళగిరి శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన భోగి కోటేశ్వరరావు శనివారం రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, టి గోపి, ఎన్ రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు హాష్మీకి ఘన నివాళులు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడు గ్రామంలో ప్రజానాట్యమండలి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా కళాకారుడు హాష్మీ గారి 71వ జయంతి సందర్భంగా ప్రజానాట్యమండలి సీనియర్ నటులు కొంగర రాఘవయ్య గారు హాష్మీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మస్తాన్వలి మాట్లాడుతూ శ్రామిక ప్రజల చైతన్యం కోసం వీధి నాటిక కళా ప్రక్రియను పోరాటయుతంగా మలిచిన కళా సైనికుడు హస్మి అని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక నాటికలు కళారూపాలు సృష్టించి కార్మికులను ఉత్తేజపరిచిన సద్దర్ హాష్మీ గారి జీవిత ఆశయాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఈదర హరిబాబు జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ గ్యాలరీలో కొన్ని ప్రతిమలతో పరమేశ్వరన్, వజ్రాల రామలింగాచారి

భళా కాటూరి ఆర్ట్ గ్యాలరీ

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ విజేత రాజశేఖరన్ పరమేశ్వరన్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కేరళ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ చిత్రకారుడు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు విజేత రాజశేఖరన్ పరమేశ్వరన్ శనివారం తెనాలి కాటూరి ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. విజయవాడ ఆర్ట్ సొసైటి అధ్యక్షులు కొలుసు సుబ్రహ్మణ్యం, తెనాలి మహాత్మా గాంధి ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారితో కలిసి ఇనుప వ్యర్థాలతో రూపొందించిన వందలాది శిల్పాలను తిలకించారు. పరమేశ్వరన్ మాట్లాడుతూ ఇలాంటి స్థాయి గ్యాలరీలు సాధారణంగా పెద్ద నగరాల్లో మాత్రమే కనిపిస్తాయని, శిల్పకారులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్షలను ఆయన హఅదయపూర్వకంగా అభినందించారు. వజ్రాల రామలింగాచారి కాటూరిని మరో బ్రహ్మ అని అభివర్ణించారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్ట్ సొసైటి కార్యదర్శి శీలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు పార్వతి, సభ్యులు మహా రానా, సీనియర్ నటులు చల్లా ఉదయ శంకర్, వజ్రాల నాగరాజు, కొండారెడ్డి, ఆలూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో అనారోగ్య బాధితులకు వైద్య ఖర్చుల సహాయం అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులు తమకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని అర్జీ రూపంలో మంత్రి నారా లోకేష్ కు విన్నవించుకున్నారు. బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని, మంత్రి నారా లోకేష్ సహకారంతో లబ్ధిదారులకు శనివారం టిడిపి నాయకులు అందజేశారు. లబ్ధిదారులు వడ్డేశ్వరం మరియమ్మ కు 25541, షేక్ మహమ్మద్ స కు 20,000, పఠాన్ గుల్జార్ కు 30,000 రూపాయలను టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు బాధితుల ఇంటి వద్దకు వెళ్లి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు, గ్రామ టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందుకున్న బాపనపల్లి, బత్తుల, అవ్వారు...

ప్రజాశక్తి - మంగళగిరి

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల నుంచి ఉత్తమ జర్నలిస్టులుగా ఎంపికైన జర్నలిస్టులకు అవార్డుల ప్రధానోత్సవం సభ జరిగింది. సంఘం వ్యవస్థా పకులు, రాష్ట్ర అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా భారత సుప్రీంకోర్టు 48వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ హాజరయ్యారు. జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదగా ఉత్తమ జర్నలిస్టులుగా బాపనపల్లి శ్రీనివాసరావు (జంతు సంరక్షణ, బాల కార్మికుల నిర్మూలన విభాగం), బత్తుల సాంబశివరావు(పొలిటికల్ విభాగం), వెటరన్ జర్నలిస్టుగా అవ్వారు శ్రీనివాసరావు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు బాపనపల్లి, బత్తుల, అవ్వారును అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ భాష్యం రామకృష్ణ

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని భాష్యం చైర్మన్ రామకృష్ణ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో భాష్యం ఐఐటీ జెఈఈ అకాడమీ విద్యార్థులు ఎన్.శ్రీరామ్, డి.మణికంఠ, కె.చిన్మయిగౌడ్, యాసిన్ సాజిద్, పి.సంజయ్‌లు 470 మార్కులకుగాను 466 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ సీనియర్ ఎంపిసి విభాగంలో ఎన్.జయశ్రీ 1000 మార్కులకుగాను 991, జె.తారణి, కె.కావ్యశ్రీ 990 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా జూనియర్ బైపిసి విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థి ఎ.ప్రమోదలక్ష్మి 440 మార్కులుగాను 436 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో జి.హాసిని, వై.నాగశరణ్య 1000 మార్కులకుగాను 989, ఎల్.నవ్య, షేక్.వసీమా, బి.భవ్య 988 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలు సాధించటానికి మా అత్యుత్తమ విద్యాప్రణాళికలే కాకుండా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్‌లు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఆర్కా విద్యార్థుల అఖండ విజయం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

ఇంటర్ ఫలితాల్లో ఆర్కా విద్యా సంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ఆర్కా చైర్మన్ బి.శ్రీరాములు తెలియజేశారు. జూనియర్ ఇంటర్‌లో 98 శాతం, సీనియర్ ఇంటర్‌లో 99.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో సిహెచ్. వెంకట లక్ష్మీరూప 465, బైపిసిలో బి.రూపేశ్వరిబాయి, నఫ్రిల్ నైలా 435 మార్కులు సాధించారన్నారు. అలాగే సీనియర్ ఎంపిసిలో సిహెచ్.శ్రీగాయత్రి, పి.యశస్విని 989 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపిసిలో డి.అక్షయరెడ్డి 989 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను చైర్మన్ శ్రీరాములు, డైరెక్టర్లు వెంకట ప్రసాద్, మల్లిఖార్జునరెడ్డి, అనిల్‌కుమార్, వాసుబాబు, డీన్ శ్రీనివాస్ అభినందించారు.

రాజకీయ వివాదాల్లో పోలీసులు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పోలీసు అధికారులకు ఉద్యోగం కత్తిమీద సాములా మారింది. రాజకీయ వత్తిడిలు అధికం అవుతున్నాయి. పోలీసు యంత్రాంగంపై అధికార పక్షం వత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో అత్యుత్సాహం ప్రదర్శించి పబ్లిసిటీ కోసం అర్రులుచాసే అధికారులకు శ్రీముఖం తప్పడం లేదు. కొంత మంది అధికారులు విఆర్‌కు వెళ్తున్నారు. మరికొంత మంది సస్పెన్షన్ వేటుకు గురవుతున్నారు. తాజాగా రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు డిఎస్‌పిలను డిజిపి కార్యాలయం విఆర్‌కు పిలిచింది. టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ అరెస్టు వ్యవహారంలో కొంత మంది పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేసిన తరువాత గుంటూరు వరకు తీసుకువచ్చి మీడియా సమావేశంలో హాజరు పర్చడం వివాదస్పదం అయింది. మాజీ సిఎం వైఎస్ భారతికి వ్యతిరేకంగా మాట్లాడిన నేరంపై చేబ్రోలు కిరణ్‌ను అరెస్టు చేశారు. అతన్ని ముసుగు వేసి మీడియా ముందు హాజరు పర్చడం, మంగళగిరి నుంచి జిల్లా ఎస్‌పి కార్యాలయం వరకు తీసుకువచ్చారు. మార్గ మధ్యలో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ బృందం పోలీసు వాహనంను అడ్డగించి చేబ్రోలు కిరణ్‌పై దాడికి పాల్పడిన ఘటనను పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. అలాగే గోరంట్ల మాధవ్‌ను మీడియా ముందు హజరు పర్చే విషయంలో అధికారులు వ్యవహరించిన తీరు అధికార పార్టీ నుంచి తీవ్ర విమర్శలు చెలరేగాయి. ఈ వివాదంలో పలువురు అధికారులపై వేటు వేయాలని ప్రభుత్వ పెద్దల నుంచి ఉన్నతాధికారులకు ఆదేశాలు వెళ్లాయి ఈ క్రమంలో గుంటూరు స్పెషల్ బ్రాంచి డిఎస్‌పి బి.సీతారామయ్యను విఆర్‌కు పంపుతూ డిజిపి కార్యాలయానికి ఎటాచ్ చేస్తూ శనివారం సాయంత్రం జిల్లా ఎస్‌పి

వీక్షణం

సతీష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు పోలీసు వర్గాల్లో కలకలం రేపాయి. ఒక చిన్న కార్యకర్త అరెస్టుకు పోలీసు యంత్రాంగం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం, అధిక ప్రచారం కావాలని కోరుకోవడం వల్ల పోలీసు అధికారులకు ఇబ్బందులు వచ్చి పడ్డాయి. అంతేగాక గోరంట్ల మాధవ్‌కు పోలీసు నుంచి సమాచారం వెళ్లిందని, అంతే గాక 30 కిలో మీటర్లు పోలీసు వాహనాన్ని అనుసరిస్తున్నా మార్గ మధ్యలో నియంత్రించ లేకపోవడం కూడా అధికారుల వైఫల్యాన్ని సూచిస్తోంది. ఈనేపథ్యంలో పలువురు సిఐలు, ఎస్‌ఐలపై కూడా త్వరలో వేటు పడుతుందనే ప్రచారం అధికార, రాజకీయ వర్గాలో చర్చ జరుగుతోంది. అలాగే గురజాల డిఎస్‌పి జగదీష్‌ను రెండు రోజుల క్రితం ఉన్నతాధికారులు డిజిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ విఆర్‌కు పంపారు. ఉద్యోగంలో చేరిన మూడు నెలలకే ఆయన విఆర్‌కు వెళ్లారు. వైసిపి కార్యకర్తలపై కేసులు పెట్టాలని టిడిపి నాయకులు చేసిన వత్తిడికి ఆయన తలవొగ్గకపోవడంతో విఆర్‌కు పంపారని ప్రచారం జరుగుతోంది. తమకు అనుకూలంగా పనిచేయలేదని, ప్రతిపక్షానికి సహకరించారన్న అభియోగాలపై ఇటీవల కాలంలో ఎక్కువ మంది అధికారులపై వేటు పడుతోంది. రిపబ్లికన్ పార్టీ ఆధ్యక్షులుగా తనకు తాను ప్రకటించుకుని వైసిపి ప్రభుత్వ హయంలో రెచ్చిపోయిన బోరుగడ్డ అనిల్ కుమార్‌ను ఇటీవల పలు కేసుల్లో అరెస్టు అయ్యారు. అనిల్‌కుమార్ అరెస్టు తరువాత కూడా పోలీసులు నిబంధనల మేరకు వ్యవహరించడం లేదన్న విమర్శలు వచ్చాయి. పోలీసు కస్టడికి పిలిచినప్పుడు మార్గ మధ్యలో నిందుతుడు కి రాచ మర్యాదలు చేయడం పై తీవ్రంగా పరిగణించిన పోలీస్ ఉన్నతాధికారులు ఇద్దరు రిజర్వుడు పోలీసు అధికారులతో పాటు ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. అప్పట్లో బోరుగడ్డ అనిల్‌కుమార్‌ను మంగళగిరి కోర్టులో హాజరు పరిచి కోర్టు ఆదేశాల మేరకు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తీసుకువెళ్తుండగా గన్నవరం వద్ద ఒక రెస్టారెంట్ లో చికెన్ బిర్యాని పెట్టించారన్న వార్తలు రావడంతో ఎస్కార్ట్ గా వెళ్లిన ఆర్. ఎస్. ఐ, ఏ.ఎస్.ఐ. మరో ఐదుగురు పోలీసులను సస్పెండ్ అయ్యారు. అంతకు ముందు అరండల్‌పేటలో పోలీసు స్టేషన్‌లో బోరుగడ్డ అనిల్‌కు రాత్రి వేళ నిద్రకు ఆయనకు రాచమర్యాదలు చేశారన్న అభియోగాలపై సిఐని విఆర్‌కు పంపి నలుగురు హెడ్ కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు. ఇటీవల పట్టాభిపురం సిఐగా నియమితులైన మధుసూధనరావు 24 గంటలు గడవకముందే విఆర్‌కు పంపారు. ఆయన గతంలో వైసిపికి అనుకూలంగా పనిచేశారన్న అభియోగాలు ఉన్నాయి. అయినా టిడిపిలో ఒక కీలక నాయకుడు సిఫార్సు మేరకు పట్టాభిపురం సిఐగా పోస్టింగ్ ఇచ్చి వెంటనే వెనక్కి పిలిచారు. అదే పట్టాబిపురంలో గతంలో రాజకీయ వివాదంలో చిక్కుకుని పోస్టింగ్ పొందిన నెలరోజుల్లోనే సిఐ కిరణ్‌ను సస్పెండ్ చేశారు. గత 10 నెలల కాలంలో ఇప్పటికే పలువురు సిఐలు, ఎస్‌ఐలు రాజకీయ వివాదాల్లో చిక్కుకుని ఇబ్బందుల్లో పడ్డారు. పోస్టింగ్‌లు లేక విఆర్‌లో కొనసాగుతున్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని ఉన్నతాధికారులు చెప్పుకుంటున్నా వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉండటం, ప్రతి అంశం సోషల్ మీడియాలో వెలుగుచూస్తుండటం వల్ల పోలీసు అధికారులు రాజకీయ నిందితుల పట్ల మరింత జాగురూకతతో వ్యవహరించాల్సి ఉంది.

(ఎ.వి.డి.శర్మ)

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో దుర్గాప్రసాద్ తదితరులు

శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారని విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం దుర్గాప్రసాద్ తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎం.వినూత్న 467, షేక్.భుష్రాఅన్జుమ్, షేక్.గౌస్ అజామ్, కె.శ్రావ్య, కె.శ్రీనిధి, పి.సౌమ్య, జి.పూర్ణిమ 466 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ బైపిసిలో ఎ.రమ్య, ఎ.గాయత్రిదేవి, ఆర్.గీతిక, టి.లీలాభవాని, వై.సాయివాసంతి, ఎం.సుప్రజా, వి.సంధ్య, షేక్.నఫీసా, ఎం.రత్నశ్రీ, ఆర్.తేజశ్విలు 435 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపిసిలో టి.శరణ్య 991 మార్కులు, ఆర్.చంద్రశేఖర్ 990, ఎం.బాలాజీ 989, కె.ప్రేరణ 989, సీనియర్ బైపిసిలో కె.ఉషారాణి 988 మార్కులు, ఎండి.రహీలా సుల్తానా 987, బి.శ్రీవిద్య 987 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులకు ఎగ్జిక్యూటివ్ ఎజిఎం దుర్గాప్రసాద్, డీన్ కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, సురేష్ కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఇంటర్‌లో ఫలితాల్లో మ్యాట్రిక్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో గుంటూరులోని మ్యాట్రిక్స్ విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల డైరెక్టర్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో కె.పరిమల సౌమ్య 986, కె.చరణ్‌తేజ 985, వై.పవన్‌సాయి 982, ఎం.చెల్సే దోరోథిమణి 980 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో డి.తిరుపతయ్య 464, ఎం.అఖిల్ 463, వి.అభిరామిరెడ్డి 463, పి.సోముల మణిచరణ్ 463 మార్కులు సాధించారన్నారు. అలాగే మ్యాట్రిక్ విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను డైరెక్టర్లు బి.రామిరెడ్డి, పి.ఏడుకొండలు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో చైర్మన్

శ్రీమేధ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఎంఇసి విభాగంలో 500 మార్కులకుగాను జి.వంశీప్రియ 491, సిహెచ్.తన్మయి 491, కె.యోషిత 490, పి.కృష్ణచైతన్య 490, వి.యుక్త యువరాణి 489, యశస్విని 489, వై.తన్విశ్రీ 488, ఎస్.మేఘన 488, సిఈసి విభాగంలో కె.సర్వంత్ సైస 458 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. సీనియర్ ఎంఇసి విభాగంలో ఆర్.యోమితమహి 979, ఎస్.వి.కౌశిక్‌సాయి 979, వి.జె.సాయిశ్రీయ 975, కె.వైసిల్య 972, సిఇసి విభాగంలో పి.సందీప్‌కుమార్ 952 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను చైర్మన్ అన్నా నందకిషోర్, సెక్రెటరీ శ్రీలక్ష్మి అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్ కాలేజి విద్యార్థినులు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ సిస్టర్ జి.విమలమేరి తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో జి.అమృత 440 మార్కులకుగాను 433, ఎంపిసిలో షేక్.సాఫియా 470 మార్కులకుగాను 456, సిఇసిలో పి.నాగవర్షిత 500 మార్కులకుగాను 468, ఎంఇసిలో పి.హెప్సిబా 500 మార్కులకుగాను 468 సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో వి.చాతుర్య 1000 మార్కులకుగాను 977, బైపిసిలో షేక.మీరాబి 955, సిఇసిలో జి.నికిత 954 మార్కులు సాధించారన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులతో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. మొత్తంగా 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కాలేజి డైరెక్టర్లు

ఇంటర్‌లో అభ్యుదయ కాలేజికి ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఇంటర్ ఫలితాల్లో స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా కాలేజి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని కళాశాల డైరెక్టర్లు బిఎస్‌ఆర్‌కె ప్రసాద్, బి.రోహిణిదేవి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి, బైపిసి, ఎంసిఇ, సిఇసిలో ఎన్.దేవి 462, టి.ఈషిత్ 461, వై.దక్షిణి 459, బి.నాగేశ్వరి 452, వై.దామిని 429 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపిలో కె.లుథియా 973, బైపిలో ఎన్.వేద 952, సిఇసిలో షేక్.ఆయేషా 923 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు